# మనం

రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

బుధవారం | 29 | నవంబర్ | 2023 | పేజీలు : 6






# మలక్‌పేట్‌లో కాంగ్రెస్‌దే విజయం



## బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒకే తాను ముక్కలు

### మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

మలక్‌పేట్, నవంబర్ 28 (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మితే, ఎంఐఎం పార్టీ నకిలీ ఓట్లను, తమ స్నేహితులైన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఓట్ల చీలికను నమ్ముకుంటూ రిగ్గింగ్ చేసేందుకు కుట్రలు చేస్తుందని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో చౌని, ఆజంపురా, ఓల్డ్ మలక్‌పేట్, అక్బర్‌బాగ్, సైదాబాద్, మూసారాంబాగ్ డివిజన్లలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం మూసారాంబాగ్ ఎస్బీహెచ్ కాలనీ చౌరస్తాలో భారీ బహిరంగ సభలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో

- మిగతా 2లో..



## సబితమ్మ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (మనం న్యూస్) : విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి అన్నారు. మద్దతుగా ఆర్కే పురం డివిజన్లోని వాసవి కాలనీలో ఇంటింటి ప్రచారము నిర్వహించారు. సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి కి ఓటు వేసి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో ఎన్నో కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ నిఖిల్ రెడ్డి, జహీర, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రచారం



2

# మల్కాజిగిరిలో భగ్గుమన్న బీఆర్ఎస్ విభేదాలు







• వేణునాయుడుపై దాడి... • కాంగ్రెస్ పార్టీలో చేరనున్న వేణునాయుడు, అతని అనుచరులు

2

## మల్కాజిగిరిలో బీఆర్ఎస్ భగ్గుమన్న విభేదాలు

**మల్కాజిగిరి, నవంబర్ 28 (మనం న్యూస్) :** మల్కాజిగిరి బీఆర్ఎస్‌లో బగ్గుమంటున్న విబేదాలు. ఆపార్టీ సీనియర్ నాయకుడు వేణునాయుడుపై సొంత పార్టీ నాయకులే దాడి చేయడం నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది. ఎన్నికల చివరి దశలో పార్టీలో రగులుతున్న రగడ కాంగ్రెస్ పార్టీకీ అనుకూలంగా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్ జితేందర్ రెడ్డి తీరు పార్టీ నాయకులకు తలనొప్పిగా మారిందనే ఆరొపనలున్నాయి. ఇందుకు గౌతంనగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు వేణునాయుడుపై జరిగిన దాడే నిలువెత్తు నిదర్శనం. ఇదే ప్రాంతానికి చెందిన బోనగిరి పాండు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయమై చర్చించేందుకు ఇంచార్జీగా వ్యవహరిస్తోన్న జితేందర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు వేణునాయుడితో కలసి మాట్లాడారు. ఎవరీ ప్రమేయంతో పార్టీ వీడుతున్నారనే విషయంలో జితేందర్ రెడ్డి వేణు నాయుడిపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకుని హంగామా చేశారు. దీంతో వేణునాయకుడు అనుచరులు ప్రతిఘటించడంతో వాగ్వివాదం చొటుచేసుకుంది. ఈ నేపథ్యంలో వేణునాయుడు తీవ్ర మనస్థాపానికి గురైబీ ఆర్ ఎస్ పార్టీ గుడ్ బై చెప్పి,స్థానిక కాలనీవాసులతో సమావేశమై పార్టీవీడేందుకు సిద్ధమైయ్యాడు. నేడోరేపో కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో కలిసి చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందుకు జితేందర్ రెడ్డి వ్యవహరించిన తీరే ప్రధాన కారణమని తెలుస్తోంది. దీంతో గౌతంనగర్ డివిజన్ లకు చెందిన దయానంద్ నగర్, ఉత్తమ్ నగర్, ఎకలవ్యనగర్ కాలనీలు వేణునాయుడికే మద్దతు తెలుపుతున్నాయి. ఇంచార్జీగా వ్యవహరిస్తున్న జితేందర్ రెడ్డి తీరు పార్టీకి నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయని స్థానికులు ఆరొపిస్తున్నారు. ఈ విషయమై పార్టీ అదిష్టానం ఎమేరకు స్పందిస్తోందో వేచిచూడాల్సిందే.

## బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రచారం

**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (మనం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపి వివేకానంద గౌడ్‌కు మద్దతుగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మేజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ధర్మారెడ్డిలో, విష్ణు వర్ధన్ రెడ్డి గారు, నవీన్, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## మలక్‌పేట్‌లో కాంగ్రెస్‌దే విజయం

(మొదటిపేజీ తరువాయి)

కలిసి అక్బర్ ప్రసగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేట్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజలకు పారదర్శకమైన పాలన కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటేస్తే అది ఎంఐఎంకు వేసినట్లేననే సత్యాన్ని గ్రహించి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని అక్బర్ ప్రజలను కోరారు. నియోజకవర్గాన్ని విద్య, వైద్య, ఉపాధి రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి కాలనీ, బస్తీలో సరైన మౌళిక వసతులు కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటు ఒదన్నారు. నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలలో పాదయాత్రలు నిర్వహిం చడం, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశామని సమయాభావం వల్ల ఎవరి నైనా వ్యక్తిగతంగా కలుసుకోలేకపోతే తప్పుగా భావించొద్దని ఆయన ప్రజలను కోరారు. ఎంఐఎం పార్టీని ఓడించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందని ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, ఈసారి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఎంఐఎం ఓటమి భయంతో మమ్మిల్ని ప్రచారం చేయ కుండా తమ అధికార బలంతో ఎన్నో అడ్డంకులు సృష్టించిదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకొని ప్రచారం చేస్తే ఎంఐఎం పార్టీ దొంగ ఓట్లను నమ్ము కుంటుందని ఆరోపించారు. తమ నకిలీ ఓట్లతో రిగ్గింగ్ చేసేందుకు అధికార బలాన్ని ఉపయోగించి బుధ, గురువారాలలో ఎంఐఎం గుండాలు ఇంకా రెచ్చిపోతారని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు జాగ్రత్తగా ఉండాలన్నారు.



### దమ్మున్న నాయకుడు- అక్బర్ను అశ్వీరదించండి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీని ఢీకొనే దమ్మున్న కాంగ్రెస్ నాయకుడు మీ ముందున్నాడని, ప్రతి ఒక్కరు ఓటుతో అతనిని అశీర్వదించాలని కోరారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు అందరికి తెలుసని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్లు ఓట్లు చీల్చి ఎంఐఎంను గెలిపించేందుకు ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తుంటాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మైనార్టీలు కాంగ్రెస్ వైపున్నారని, ఈ నిజాన్ని ఎంఐఎం గుర్తించి మెజార్టీ వర్గానికి చెందిన ఓట్లను భారీగా చీల్చేందుకు కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రమంతా మార్పు కోరుకుంటున్నారని, మలక్‌పేట్ ప్రజలు కూడా మలక్పేట్లో ఎంఐఎంను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనే నిర్ణయానికి వచ్చారన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాలకృష్ణయాదవ్, గంట కృష్ణ, లింగాల శ్రీనివాస్గౌడ్, బద్దం సురేందర్రెడ్డి, పోలం రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందకు మద్దతు తెలిపిన ఊలామ-ఈ-హింద్ సంస్థ





### ● అభివృద్ధిని చూసి ఓటు వేయండి: వివేకానంద్ గౌడ్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (మనం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కే.పి. వివేకానంద గౌడ్‌కు, ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనారిటీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి కృషిచేసిన బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ జామియాత్ ఉలామా-ఈ-హింద్ సంస్థ తమ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మైనారిటీల అభ్యున్నతి, సంక్షేమం కోసం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల సంఖ్య పెంపు, షాదీ ముబారక్, రంజాన్ తోఫా, విదేశాల్లో చదివే మైనార్టీ విద్యార్థుల కోసం ఇరవై లక్షల రూపాయల స్కాలర్షిప్ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరిచిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. మైనారిటీల అభ్యున్నతి, సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని మరోమారు విజయం అందించాలని కోరారు.

### అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో... పంచశీల కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు,కైసర్ నగర్ కు చెందిన మహిళా నాయకురాలు మామి, యువ నాయకుడు జహంగీర్ల ఆధ్వర్యంలో 50 మంది యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకమన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కాలనీలల్లో, బస్తీలలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు.

## కుత్బుల్లాపూర్‌కు రక్షణ కవచంలా పని చేస్తా

- పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పని చేశా
- మోడీ ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మద్దతుతో బిజెపి జెండా ఎగరడం ఖాయం
- బిజెపి గెలుపుని ఎవరు అడ్డుకోలేరు : కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 28(మనం న్యూస్) :** ప్రచారంలో చివరి రోజు బిజెపి దూకుడు కొనసాగించింది. నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, కొంపల్లిలలో కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికలలో తనను గెలిపిస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ఒక రక్షణ కవ చంలాగా పని చేస్తానని, పదవులు ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజల్లోనే ఉన్నానని.. ప్రజల కోసమే పని చేశానని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన 30



రోజుల్లోనే కొంపల్లి మున్సిపాలిటీలో పరిధిలో పన్ను తగ్గించడానికి కృషి చేస్తానని కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీలోని రోడ్లు,డ్రైనేజీ లైన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. అనంతరం జీడిమెట్లలోనే హమాలీ వర్కర్ అసోసియేషన్ తో సమావేశమై.... రోజు కూలీల భద్రత కోసం ప్రత్యేక సంక్షేమ సంఘం ఏర్పాటు చేస్తానని షాపూర్ నగర్ పరిధిలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ ని ఆధునికరించి.. ఆరోగ్య భీమా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల్లో బిజెపికి



నమ్మకం పెరిగిందని నరేంద్ర మోడీ ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ అండదండలతో కుత్బుల్లాపూర్ లో బిజెపి గెలవడం ఖాయమని తమ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

### బిజెపికి మద్దతుగా నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు....

బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కు మద్దతుగా.. జనసైనికులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గం అంతా బైక్ ర్యాలీలు చేపట్టారు. బిజెపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చవల సిందిగా ప్రజలను కోరారు.

## సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (మనం న్యూస్) :** ఎల్బినగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్తపేట డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ నందు కొత్తపేట డివిజన్ యువ నాయకులు సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని కులాలకు సంబంధించిన బి.సి, ఎస్.సి, ఎస్.టీ, ఓ.సి, మైనార్టీ తదితర కులాలకు సంబంధించిన దాదాపు 250 మంది కులపెద్దలతో నిర్వహించిన కార్యక్రమంలో బారస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ మద్దతు సంపూర్ణంగా ప్రకటించారు. ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ సుధీర్ రెడ్డి అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. స్కై ఓవర్లు, అండర్ పాస్‌లు, పార్కులు,స్విమ్మింగ్ పూల్స్,రోడ్లు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వారు చేసిన అభివృద్దే మరొక్కమారు వారి విజయనికి నాంది పలుకుతుంది అని తెలిపారు. కావున రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,విజయ,తోట కృష్ణ యాదవ్,అశోక్ బలిజ, రాములు రజక,కొమ్ము బాబు, వెంకటేష్, సత్యనారాయణ, రమేష్, రామేశ్వర్ గౌడ్,తోట శ్రీను యాదవ్,తోట రాహుల్ యాదవ్, తోట రాము యాదవ్,కాట రాజకుమార్ గౌడ్,కాట నర్సింహ గౌడ్, శ్రీశైలం గౌడ్, శశి పటేల్, కన్నా పటేల్, సుధాకర్ ముదిరాజ్,తోట శ్రీకాంత్ యాదవ్,రాజిత్ మరియు సుధీర్ రెడ్డి అభిమానులు రోహన్ సింగ్ టాగోర్,గోపాల్, మోహిత్ సింగ్ టాగోర్, భారత్, వర్షిత్, గంగాధర్, కాట సాయిరాం, త్రిశాంక్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (మనం న్యూస్) :** కమ్మ సామాజికవర్గ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం ఎస్.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ నందు గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారస పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి సుధీర్ రెడ్డి ,ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.మన కమ్మ సంఘం వారితో వారికి ఉన్న అనుబంధం గుర్తు చేసుకోవడం జరిగింది.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మన కమ్మ వారిని ఓటు అభ్యర్థించే అర్హత 100% తనకే ఉందని తెలియ జేశారు.తనకు రాజకీయ పునర్జన్మను ఇచ్చింది చంద్రబాబు అని,ఇదే విషయము కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాదు గతంలో జరిగిన మన ఆత్మీయ సమావేశం లో తెలియజేసిన విషయం గుర్తు చేయడం జరిగింది.ఎన్నో సంవత్సరాలుగా ఒక ల్యాండ్ మార్క్ గా ఉన్న మన వనస్థలిపురం పనామా చౌరస్తాను ఎన్.టీ.ఆర్.చౌరస్తాగా మార్చి చరిత్రలో నిలిచి పోయే ఒక చరిత్రక ఘట్టంను ఆవిష్కరించడంలో తన పాత్రను గుర్తు చేసుకోవడం జరిగింది.ఇదే విషయంలో మన సామాజికవర్గం వారిని స్వయంగా కేటీఆర్ గారి వద్దకు తీసుకు వెళ్లి పనామా చౌరస్తాను ఎన్.టీ.ఆర్. చౌరస్తాగా మార్చి జీ.ఓ.ను తెచ్చి మన కమ్మ పెద్దల చేతిలో పెట్టిన విషయం ను గుర్తు చేయడం జరిగింది.చంద్రబాబు విషయంలో కూడా తనే ముందు ఉండి నిరసన కార్యక్రమాలలో మన కమ్మ సామాజికవర్గంతో పాల్గొన్న విషయం ను కూడా గుర్తు చేశారు.

అదేవిధంగా ఎల్బీనగర్ పరిధిలో ఉన్న కమ్మ సామాజిక మిత్రులు ఏ వేళలో అయినా ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చిన తక్షణమే స్పందించి వెంటనే ముందుండి సహాయం చేయడం జరిగింది.అలాగే రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీని నిండా ముంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం జరిగింది అని గుర్తు చేశారు. ఎల్.బి. నగర్ నియోజకవర్గ ప్రజల బాధలు,కష్టాలు ఏనాడు పట్టించుకోలేదు అని తెలిపారు. సీమాంధ్ర వాసులకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో పలు వురు ఆందోళనలు చేపట్టారు. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన నేపథ్యంలో నేనే స్వయంగా పోలీస్ స్టేషన్ వెళ్లి వారిని విడిపించడం జరిగింది అని తెలిపారు. అలాగే సంక్రాంతి సేలవుల్లో తమ,తమ గ్రామాలకు వెళ్లే వారికి పూలు, మంచినీరు ఇచ్చి క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని కోరడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా మన కమ్మ సామాజికవర్గానికి ఆత్మీయునిగా ఉన్న తనకు మద్దతు పలికి ఆశీర్వదించి మరొక్కసారి అసెంబ్లీకి పంపి మన ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కోవి కొండల్ రావు,సాంబయ్య,కొమ్మి హరిబాబు,జగన్ మోహన్ రావు మరియు పలువురు కమ్మ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## జరిగిన అభివృద్ధిని.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గుర్తు చేసుకొని.. వెళ్లి ఓటెయ్యాలి: ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (మనం న్యూస్) :** జరిగిన అభివృద్ధిని, ముఖ్యమంత్రి కేసీఆర్ ను గుర్తుకు చేసుకొని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా అన్నారు. విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రా రెడ్డికి మద్దతుగా ఆర్కేపురం డివిజన్ లో దయానంద్ గుప్తా ఇంటింటి ప్రచారము నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహేశ్వర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తో సబిత ఇంద్రారెడ్డి నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేశారు అని అన్నారు. పదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం జరగనంత అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల జరిగింది. అనునిత్యం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్యల ఉంటూ సేవ చేసే సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ రమేష్ గుప్తా, రామ్ నర్సింహగౌడ్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్త, శ్యాంసుందర్, స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బిజెపి మాయ మాటలు నమొద్దు: అధ్యక్షురాలు ఉషారాణి

రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (మనం న్యూస్) : కాంగ్రెస్ ,బిజెపి పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీని ఆదరించి అమూల్యమైన ఓటును ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఓటు వేయాలని తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి అన్నారు. దివ్యాంగుల కాలనీ, వీరన్న గుట్టలో మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారాములోకి వస్తేనే 24 గంటల కరెంటు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు లాంటి పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, మణెమ్మ, రజిత, సునీత, కళమ్మ, జంగమ్మ, మంగమ్మ, యాదమ్మ, మాధవి, లక్ష్మి, లావణ్య, సునీత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## రామ్మోహన్ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన పరిగి ప్రజానీకం




**పరిగి, నవంబర్ 28 (మనం న్యూస్):** పరిగి మండలం సయ్యద్ పల్లి రాపోల్ చిట్యాల తొండపల్లి కుదాన్పూర్ రావులపల్లి నరసయ్య గూడెం పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి 6 గ్యారెంటీల గురించి వివరించి పరిగి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అవినీతి గురించి వివరించి జరగబోయే 30 తారీకున కాంగ్రెస్కు ఓటు వేసి మీరందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగిం చుకొని మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను.



చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ కాలనీలో ఎల్బీ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసిన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తనయుడు శరత్ చంద్ర, కర్మన్ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ కోతి నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి,ఏమిరెడ్డి భూపేష్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్ ఏనుగంటి, నరేష్ రెడ్డి,సాయి కిరణ్, కృష్ణ, అఖిల్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 28 (మనం న్యూస్)**



**మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఎల్.బి.నగర్ నందు ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి, సుదీర్ రెడ్డి పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి నాంది పలికిన గొప్ప నాయకుడు అని అన్నారు.150 సంవత్సరాలా క్రితం స్త్రీ విద్య కోసం ఆలోచించిన అపర మేధావి అని అన్నారు.కులా నిర్మూలన కోసం ఎన్నో పోరాటాలు చేసారు అని తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు ఆశదీపం అని తెలిపారు.19వ శతబ్దంలో మన దేశంలో సామజిక అసమానతల మీద పోరు చేసిన వ్యక్తి అని అన్నారు.ఆధునిక యుగంలో కులాన్ని వ్యతిరేకించిన ప్రబోధకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.**

**– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 28 (మనం న్యూస్)**

# రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోంది

- ప్రొఫెసర్ కోదండరాం, ఉద్యమకారులు విఠల్
- వికారాబాద్ జిల్లా తాండూరులో నిరుద్యోగుల సమావేశం




**వికారాబాద్, నవంబర్ 28, (మనం ప్రతినిధి):** తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం రోజున నిర్వహించిన నిరుద్యోగ యువ గర్జన సభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం, ఉద్యమకారులు విఠల్ అశోక్ , కాంగ్రెస్ పార్టీ తాండూర్ నియోజకవర్గ అభ్యర్థి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వీరు మాట్లాడుతూ ప్రజలందరి ఉమ్మడి పోరాటాల ఫలితంగా అమరుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్/బీఆర్ఎస్ ఇప్పుడు ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా కనీస అడుగులు వేయకపోగా రాజ్యాంగ విలువలకు తిలోదాకాలిచ్చి అన్ని రాజ్యాంగ వ్యవస్థలను కుప్పకూల్చి రాష్ట్రాన్ని ఒక కుటుంబ జాగిరిగా మార్చుకొని నియంత్రిత్వ పాలన కొనసాగిస్తుంది అని అన్నారు. నిధులను తన కుటుంబానికి మళ్ళించుకుని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన మన నీళ్ల ప్రాజెక్టులు కుంగిపోయి ప్రమాదంలో పడ్డాయి అన్నారు.. కాలువల్లో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి నీళ్లు పారుడేమో గాని ఆ పేరుతో కేసీఆర్ సాగించిన అవినీతి డబ్బుల కట్టలు ఎన్నికల్లో ప్రవహిస్తున్నాయి అన్నారు. అధికార దాహం అవినీతి మత్తులో మునిగిపోయి చట్టబద్ధ పాలన లేని ఈ రాష్ట్రంలో నియామకాలు నిరుద్యోగులకు శాపమై కూర్చున్నాయి అన్నారు. జాబ్ క్యాలెండర్ లేకపోవడమే గాక వరుస పేపర్ లీకేజీలతో పోటీ పరీక్షలు మళ్ళీ మళ్ళీ రాయలేక ఉద్యోగాలు రావేమోనని నిరుద్యోగ యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అన్నారు. మరోవైపు ధరణి పేరుతో రెవిన్యూ రికార్డులను గందరగోళం చేయడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు.. తెలంగాణ ఆర్థిక, సామాజిక జీవనాన్ని పూర్తిగా విధ్వసం చేసి ప్రజాస్వామ్య పాలన విలువలపై తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలపై ఇనుప పాదం మోపిన ఈ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడకపోతే అసాధారణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను కాపాడుకోలేమనీ అన్నారు.






# పోలింగ్ బలగం అంతా సిద్ధం

- నిర్భయంగా ఓటేయండి
- కేంద్రాలలో అన్ని పక్కాగా ఏర్పాట్లు
- వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక వాహనాలు
- తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు




**వికారాబాద్, నవంబర్ 28 (మనం ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు అందరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తాండూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీఓ శ్రీనివాస్ రావు సూచించారు. మంగళవారం ఆయన ఓ ప్రక టనలో మాట్లాడుతూ తాండూరులో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 269 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 23 మంది సెక్టోరల్ అధికారులు, 23 మంది రూట్ ఆఫీసర్లు, 269 మంది ప్రిసైడింగ్ ఆఫీ సర్లు. అదనంగా 41 మంది అధికారులతో పాటు 269 మంది సహాయ ప్రిసై డింగ్ ఆఫీసర్లు, వారికి అదనపు సహాయక అధికారులుగా 39 మందిని నియ మించడం జరిగిందన్నారు. 54 మందితో సూక్ష్మ పరిశీలకుల బృందం, 173 మంది వెబ్ కాస్టింగ్ సిబ్బంది. 18 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 10 స్టాటిస్టిక్స్ బృందాలు. ఒక వీడియో సర్వేలైన్ బృందం, ఒక వీడియో నీ వింగ్ బృందం. మరోక అకౌంటింగ్ బృందం. 155 మందితో పోలింగ్ నోడల్ అధికారుల బృం దాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తాండూరులోని 269 పోలింగ్ కేం ద్రాలలో ఒక మహిళ మోడల్ పోలింగ్ కేంద్రం. 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 1 యూత్ మేనేజ్ డ్ పోలింగ్ కేంద్రం, 1 ప్రత్యేక అవసరాల గల పోలింగ్ కేంద్రా న్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబం ధించి 269 ఈవీఎం యంత్రాలు, అదనంగా 107 ఈవీఎం యంత్రాలను సిద్ధం గా ఉంచడం జరిగిందన్నారు. బుధవారం ఉదంయ నుంచి తాండూరు పట్టణం లోని సెయింట్ మారక్స్ స్కూల్ నుంచి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వృద్ధులు, వికలాంగుల కోసం 155 పోలింగ్ ప్రాంతాలలో 155 వాహనాలను. ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేయడం. జరిగిందని వివరించారు. రాజకీయ నాయకులు, పార్టీలు ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాలకు వాహనాలను ఉపయోగించరాదని హెచ్చరించారు.

ఈనెల 30వ తేదిన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే సీ విజిల్ యాప్ ను వినియోగించుకోవాలని, అందులో ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాల్లో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆశపూరిత ప్రకటనలు నిషేధంమరోవైపు ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు, అభ్యర్థులు పత్రికల్లో, ప్రచార ప్రకటనలు ఇవ్వరాదన్నారు. ఎన్ని కల కమీషన్ ఆదేశాల మేరకు ఎంసీఎంసీ అనుమతులు లేకుండా ప్రకట నలు వేస్తే చర్యలు తప్ప వన్నారు. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఎవరైనా విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల కమీషన్ రాజ్యాం గంలోని ఆర్టికల్ 324 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. కావున ఏవైనా ఎన్నికలకు విఘాతం కలిగించడంతో పాటు ఆశ పూరిత ప్రకటనలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నాం



**కోటపల్లి (నవంబర్ 28) మనం న్యూస్ :** వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ఓటమి ఖాయమైందనే భయంతోనే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయించడం సిగ్గుచేటని కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ అన్నారు. మంగళవారం కోటపల్లి మండల పరిధిలోని కరీంపూర్ గేటు వద్ద ఫంక్షనల్‌లో అనిల్ ఆధ్వర్య ంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతో టిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం పై ప్రసాద్ కుమార్ కొంతమందిని పంపి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఇది కాంగ్రెస్ కు అలవాటుగా మారింది అన్నారు. టిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. అనవసరంగా వికారాబాద్ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ కార్లను ఆపే కార్లలో మద్యం డబ్బులు ఉన్నాయా అంటూ చెక్ చేయడం వీరికి ఏం సంబంధం అన్నారు. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చే క్రమంలో ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేసి రైతులకు రైతుబంధు రాకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి తెలుసుకున్నారు అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని అనుకుంటే కాంగ్రెస్ నాయకులు లేనిపోని గొడవలకు దిగుతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని ఇది గుర్తించుకోవాలని అన్నారు. నిన్న రాత్రి జరిగిన దౌర్జన్యానికి వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరు ఎన్ని దౌర్జన్యాలు చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షుడు హాజీ, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ముగింపు ప్రచారం అదరహో

- గులాబీ సంద్రమైన తాండూరు
- తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి జన నీరాజనం
- ర్యాలీలో పాల్గొన్న హీరో మంచు మనోజ్







**వికారాబాద్, నవంబర్ 28 (మనం ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా తాండూరులో నిర్వహించిన బీఆర్ఎస్ బైకు ర్యాలీ సూపర్ హిట్ అయ్యింది. ప్రచారం చివరి అంకాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంతో పాటు మండలాల్లో బైకు ర్యాలీ కార్యాక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మంగళవారం తాండూరు పట్టణంలో చేపట్టిన ర్యాలీని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై ప్రారంభించారు. నేతలు, కార్యకర్తలతో పాటు బైకుపై కూర్చుని ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని విలియమూన్ చౌరస్తా నుంచి ఇందిరా చౌరస్తా. నెహ్రూ గంజ్. గాంధీ చౌక్, భద్రేశ్వర చౌక్, రైల్వే గేట్, తెలుగు గడ్డ, నిజాంషాహీ దర్గా, కర్బలా మైదాన్, రైల్వే గేట్, సీతారం పేట్, గాంధీనగర్, ముర్షద్ దర్గా, వీవీ హెచ్ఎస్, శివాజీ చౌక్, ఇందిరా చౌక్ మీదుగా బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు కొన సాగింది. ర్యాలీలో టాలీవుడ్ హిరో మంచు మనోజ్ కూడ పాల్గొన్నారు. హిరో మంచు మనోజ్ తో కలిసి రోహిత్ రెడ్డి ర్యాలీలో సందడి చేశారు. ముందుగా బైకు పై కూర్చుని ర్యాలీలో ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి నీరాజనం పట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తాం డూరు బిడ్డగా చేస్తున్న అభివృద్ధి. సంక్షేమానికి అందరు ఆదరించడం పట్ల రుణ పడి ఉంటానని అన్నారు. ప్రజల అభిమానం చూస్తుంటే ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా తాండూరు పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పట్టణంతో పాటు వివిధ మండలాలు, గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో తాండూరు మొత్తం గులాబీ మయం అయ్యింది. ర్యాలీ సూపర్ హిట్ తో పార్టీలో నేతల్లో కొత్త జోష్ హోరెత్తింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కారు గుర్తుకు ఓటు వేయండి కుట్రదారుల నుండి తరిమికొట్టండి

- పెద్దేముల్ మండలం కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పైలెట్ రోహిత్ రెడ్డి





**పెద్దేముల్, నవంబర్ 28(మనం న్యూస్):** తాండూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలు ప్రచారంలో భాగంగా మంగళవారం పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్. పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నరసింహులు ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు.అంబేద్కర్ కూడలి నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీగా వెళుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ. కారు గుర్తుకు ఓటు వేయండి కుట్రదారుల నుండి తరిమి కొట్టండి అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే 10 ఎండ్లు వెనకకు పోతాం, గోస పడుతాం 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు భీమా, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాధి ముబారఖ్ లాంటి అన్ని పథకాలు కట్ అవుతాయి. ఎన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామానికి ఎస్.డి.ఎఫ్ నిధుల నుంచి ప్రతి గ్రామా పంచాయతీకి 50 లక్షలు ఇచ్చాము. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేశామనారు తాండూర్ నియోజకవర్గానికి 1680 కోట్లతో అభివృద్ధి పనులు జరుగతున్నాయ నీఅన్నారు మన వేలితో మన కంటిని పొడుసుకోవద్దు సూచించారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి మీ బిడ్డను రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయకులు పెద్దేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డి వై ప్రసాద్. మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, మామిళ్ల వెంకట్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. ఆజం ఖాన్.షిబ్లి. నరేష్ రెడ్డి. రవికాంత్, కుమ్మరి విఠల్, మాణిక్యం, బంగ్ల రఘు, సత్తార్ ఖాన్, యాసీన్ కురేసి. ధర్మీ ది. వెంకటయ్య. యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాలు బంద్

- తాళం వేసిన ఎక్సైజ్ పోలీసులు
- రెండు రోజులు విక్రయాలు నిషేదం
- తాండూరు ఎక్సైజ్ సీఐ అనంతయ్య



**వికారాబాద్, నవంబర్ 28 (మనం ప్రతినిధి):** తెలంగాణలో రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాండూరులో మద్య ం దుకాణాలు మూతపడ్డాయి. మంగళవారం సాయంత్రం తాండూరు ఎక్సైజ్ సీఐ అనంతయ్య ఆధ్వర్యంలో అధికారులు పట్టణంలోని వైన్స్ షాపులకు తాళం వేశారు. అదేవిధంగా బార్లలో అమ్మకాలపై నిషేధం విధించారు. మంగళవారం సాయంత్రం 6గంటల నుంచి 30వ తేది సాయంత్రం 6గంటల మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని సీఐ తెలిపారు. అదే వి ధంగా డిసెంబర్ 3వ తేదిన జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆరోజు కూడా మద్యం దుకాణాలతో పాటు బార్లలో మద్యం అమ్మకాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయాలకు పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి మండల కేంద్రంలో బీసీ భవనాలు హామీ ఇచ్చిన పైలట్ రోహిత్ రెడ్డి

- విజన్ ఉన్న నాయకుడు పైలట్ రోహిత్ రెడ్డి
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



**వికారాబాద్, నవంబర్ 28 (మనం ప్రతినిధి):** తాండూర్ ప్రాంతం అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు పరితపిస్తూ ఒక విజన్ తో ముందుకు వెళుతూ విజన్ ఉన్న నాయకుడిగా పేరుపొంది పైలట్ రోహిత్ రెడ్డికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు పెద్ద మొత్తంలో ఓటు వేయాలని తద్వారా తాండూర్ ప్రాంత ంలో ఉన్న అన్ని వర్గాలకు తాండూర్ ప్రజలకు జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందు కూరి రాజ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తాండూర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు గత కొంతకాలంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఊరు గ్రామం వాడ ప్రచారం నిర్వహిం చామని రోహిత్ రెడ్డి మరొకసారి గెలిస్తే ప్రతి మండల కేంద్రంలో బీసీ భవనాలు ఏర్పాటుకు హామీ ఇచ్చారని కుల వృత్తుల వారికి ప్రార్ధనత కల్పి స్తానని ప్రాధాన్యత కల్పిస్తామని నిరుద్యోగుల కొరకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పి ంచేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పైలెట్ గెలుపుతోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సంక్షేమం కొరకు కృషి చేస్తారని ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ బీసీ భవన్లకు శంకుస్థాపనలు చేయడమే కాకుండా వాటికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి టెండ ర్లకు పిలిచారని వేల మంది నిరుద్యోగులకు గ్రూప్ వన్ టూ త్రీ మరియు పోలీస్ గల కొరకు ఉద్యోగాల కొరకు ఉచిత శిక్షణ కేంద్రాలను తాండూర్ లో ఏర్పాటు చేశారని ఇంకొక్కసారి గెలిస్తే తాండూర్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామని తాండూర్ అభివృద్ధి జరగాలంటే రోహిత్ రెడ్డి లాంటి నాయకుని గెలిపించుకుంటే తాండూర్ లో ఉన్న యువతతో పాటు కుల వృత్తుల వారికి ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ముందుంటారని రాజ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు.

# ఎంతో చేసా.. అవకాశమిస్తే మరింత చేస్తా

- బీఆర్ఎస్ పార్టీ వస్తేనే మళ్లీ సంక్షేమం
- కాంగ్రెస్ పార్టీని నమ్మితే దగా రాజ్యమే
- ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించండి
- కరణ్‌కోట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





**వికారాబాద్, నవంబర్ 28 (మనం ప్రతినిధి):** తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ సర్కారు సహకారంతో తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, మళ్లీ అవకామిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు సందర్భంగా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణీ ఆర్తిరెడ్డితో కలిసి హాజరయ్యారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేండ్లలో పేదల కోసం ఆసరా, కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, రైతు బందు, రైతుబీమా, గృహలక్ష్మీ, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమా పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సర్కారు సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల. అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సారి కూడా అవకాశం కల్పిస్తే మరింత సంక్షేమం. అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత గ్యారెంటీ పథకాలతో మభ్యపెట్టేందుకు వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ దగా పడతామన్నారు. కాంగ్రెస్ పార్టీని తరిమి కారు గుర్తుకు భారీ మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు.కరణ్ కోట్ గ్రామంలో సాగిన ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, సతీమణి ఆర్తిరెడ్డిలకు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీణ హేమంత్ కుమార్, ఉపసర్పంచ్ హేమంత్ కుమార్, ఎంపీటీసీ వసంత్ కుమార్, బీఆర్ఎస్ యువ నాయకులు బోయ అశోక్ కుమార్ నేతలు, కార్యర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అండ.. బీఆర్ఎస్ జెండా



**యాలాల్, నవంబర్, 28 (మనం న్యూస్):** తాండూరు నియోజకవర్గంతో పాటు యాలాల మండలం అభివృద్ధి పథంలో ముందు ఉండాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కి భారీ విజయాన్ని అందించాలని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. మంగళవారం యాలాల మండల కేంద్రంలో సర్పంచ్ సులోచనతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ గాలి మాటలు నమ్మి మోసపోకండి..మీ కండ్లముందు కనిపించేది నమ్మండన్నారు. గత ప్రభుత్వాల పరిపాలనలో కరెంటు కష్టాలు ఎట్లుండె ఎప్పుడొస్తదో ఎప్పుడుపోతదో ఎరుకలేక..పొలం నుండి రైతులు కదలలేకుండేవారన్నారు. పాము కాట్లకు,తేలుకాట్లకు, కరెంటు షాక్ లకు గురిగై అనేకమంది రైతులు మరణించిన సంఘటనలను మనం చూశామన్నారు. మరి మన కేసీఆర్ పాలనలో ఎపుడైనా సరే కట్క ఒత్తంగనే కరెంటు వస్తుందన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో కరెంటు కోతలతో అటు రైతులు, ఇది ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడ్డారని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు పేదల సర్కారన్నారు. కేసీఆర్ సంకల్ప సిద్ధి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృషితోనే తాండూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుందన్నారు. యాలాల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. సమతుల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. సమసమాజానికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటుతోనే సీఎం కేసీఆర్ కు కృతజ్ఞత తెలుపి హ్యాట్రిక్ రికార్డును అందిద్దామన్నారు! బీఆర్ఎస్ను గెలిపిస్తేనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేద్దాం ఆత్మగౌరవంతో బతుకుదామన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తో కలిసి అభివృద్ధిలో కలిసి మెలిసి అడుగేద్దామన్నారు.

